అ..అ.....అ.ఆ అ.....ఆ అ.......

స రి గ మ రి మ ద దా...... గ రి స ......

ద ని స రి ని రి సా నీ దా పా మ ప ద ని

ప ద ప నీ ద ప మ గ రి స నీ రీ.... సా

వీణలోనా.. తీగలోనా.. ఎక్కడున్నది నాదము ... అది ఎలాగైనది రాగము........

వీణలోనా.... తీగలోనా.. మాటలోనా... మనసులోనా....ఎక్కడున్నది భావము...

అది ఎప్పుడైనది రాగము....

నాదమునకు స్వరమే రాగము మనసులోని మాటే భావము...

రాగభావము లేకమైనది రమ్యమైన గానము.........

వీణ లోనా తీగలోనా గత జన్మ శృతి చేసుకున్నది...

అది ఈ జన్మ సంగీత మైనది సరిగమ.... పదనిసా... నిదపమ... గరిసా..

రాగాల ఆరోహణవరోహణైనది..

అనురాగ హృదయాల అన్వేషణైనది....

వీణలోనా... తీగలోనా.. గుండెలోనా... గొంతులోనా.. ఎక్కడున్నది ఆవేదన...

అది ఎలాగవును సాధన... గీతమునకు.... బలమే వేదన... రాగమునకు... మెరుగే సాధన...

గుండె గొంతుకలేకమైనది నిండు రాగాలాపన............వీణలోనా....తీగలోనా....



Contributed By: Surekha Sravan Kumar Mamidala